క్లుప్తంగా

నిబంధనలు ఉల్లంఘించొద్దు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరిటౌన్ : గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే చార్జీలు వసూలు చేయాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్య తీసుకుంటామని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం గ్యాస్ ఏజెన్సీ యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్యాస్ సిలిండర్లను బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు కాకుండా, ఇతరుల కు డెలివరీ చేయొద్దన్నారు. సమావేశంలో డీఎస్‌ఓ, పౌర సరఫరా అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

మోటకొండూర్: మొదటి విడుతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని వర్టూర్ గ్రామపంచాయతీ వద్ద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ నాగదివ్య, ఎంపీడీఓ ఇందిర, నెమ్మాణి సుబ్రహ్మణ్యం, మల్లేష్ పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

వలిగొండ : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గురువారం మండలంలోని గురునాథపెల్లిలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎస్ రెడ్డి, బోళ్ల సుదర్శన్, చిట్టిడి అభితేజ్ రెడ్డి, లోడే లింగ స్వామి, రాచకొండ కృష్ణ, మందుల నాగరాజు, ఏనుగు సురేష్, తోట అంజయ్య, బద్దుల కృష్ణయ్య, మోహన్ రాజ్, సాయి కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

ఆలేరురూరల్ : మండలంలోని టంగుటూరు గ్రామంలో జెడ్పీ హెచ్‌ఎస్, ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ పిల్లలకు గురువారం మాజీ ఎంపీటీసీ అనురాధఅనిల్ పరీక్ష ప్యాడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపధ్యాయురాలు కె.రమాదేవి, ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్, కుమారస్వామి, వెంకటేష్, ఖాజా, జయశ్రీ, రామన్, వెంకటేష్ పాల్గొన్నారు.

కుర్చీల బహూకరణ

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి ఆర్‌ఎంఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు రాదారపు మల్లేషం గురువారం ఐదు కుర్చీలను బహూకరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్రవంతి, బత్తిని సతీష్, వల్లమాల మహేందర్, శ్యామల, నీరజ, రజీనా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని తారకరామ నగర్ 32వ వార్డులోని సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. గురువారం సీపీఎం నాయకులతో కలిసి వార్డులో ఆయన పర్యటించారు. వార్డులో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బద్దెల ఎల్లయ్య, పట్టణ కమిటీ నాయకుడు వల్దాస్ అంజయ్య, ఆంజనేయులు, ధీరవద్ మోహన్, హరి సింగ్, బర్రె ఎల్లయ్య, ఎట్టబోయిన నరేష్, ఎల్లేష్, నరసమ్మ ఉన్నారు.

చర్య తీసుకోవాలని ఫిర్యాదు

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్యను అసభ్యకరంగా దూషించిన కాంగ్రెస్ నాయకులపై చర్య తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో సీఐ భాస్కర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు ఆరె శ్రీధర్‌గౌడ్, ఆవుల సాయి యాదవ్, సయ్యద్ బాబా, బండి వాసు, దండబోయిన వీరేష్, సూధగాని శ్రీకాంత్, గ్యాదపాక క్రాంతి, గుండ్లపల్లి వెంకటేష్, గౌడ శ్రీశైలం, ఒగ్గు మల్లేష్, ఆకుల శేఖర్, సర్దార్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

భువనగిరిటౌన్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నంబరు 259 లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేసినారు. గురువారం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని, అనాజీపురం గ్రామంలోని ఏటి కాలువను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, అనాజీపురం శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్ పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు చేయించుకోవాలి

మోత్కూరు : పంట వివరాలు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణారెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎరువుల దుకాణాలను గురువారం ఆయన తనిఖీ చేశా రు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి, ఏఈఓలు ముప్పిడి అశోక్‌కుమార్, ఆర్.సింహ ప్రసాద్, రైతులు ఎం.ఉప్పేష్, రాజిరెడ్డి, అవిలయ్య, ఉప్పలయ్య, హనుమయ్య, సైదులు, ఎస్.వెంకట్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలే..



కంకరతేలిన పెద్దరావులపల్లి-గౌస్‌కొండ రోడ్డు



గౌస్‌కొండ చెరువు కట్టపై అధ్వానంగా ఉన్న రోడ్డు

- గుంతలమయంగా గౌస్‌కొండ– పెద్దరావులపల్లి రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామం నుంచి పెద్దరావులపల్లి వరకు గల రోడ్డంతా గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. రెండు గ్రామాల మధ్య గల నాలుగు కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. పెద్దరావులపల్లి గ్రామస్తులు మండల కేంద్రానికి రావడానికి ఇదే ప్రధానమార్గం కావడం, పోచంపల్లి, రేవనపల్లి, ముక్తాపూర్, గౌస్‌కొండ గ్రామాల ప్రజలు భువనగిరికి వెళ్లడానికి దూరభారం తగ్గుతుందని ఇదే మార్గం గుండా వెళ్తుంటారు. దీంతో ఈ రోడ్డు నిత్యం వందలాది వాహనాదారులు రాకపోకలతో రద్దీగా ఉంటుంది. కానీ గౌస్‌కొండ చెరువు కట్ట, కట్ట మూలమలుపు, మైసమ్మగుండు సమీపం, దర్గా సమీపంలో, పెద్దరావులపల్లి గ్రామ శివారులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనం నడపలేని పరిస్థితి నెలకొనడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఒక గుంతను తప్పించబోయి మరోగుంతలో పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. చీకట్లో వాహనం నడపడం చాలా కష్టంగా మారిందని ఎదురుగా వచ్చే వాహనం లైట్ల వెలుతురుకు గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నామని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడుగులోతు గుంతలు ఏర్పడినా పట్టించుకునేవారు కరువయ్యారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్, మల్లికార్జున, చందన, నారాయణ, అన్నామెమోరియల్, కృష్ణవేణి పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి బోధనలు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమాలలో ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్టూడెంట్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులకు వాలిబాల్, క్యారమ్, త్రోబాల్, చెస్, టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు, అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి పూనం మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని చామాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనాల రమేష్, పాఠశాల చైర్మెన్ జయమ్మ, ఉపాధ్యాయులు మంత్రి నాగరాజు, వల్లాల నవీన్, కొమురయ్య, శివాజ శుక్లా, లత, నవనీత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. పావనికోటేశ్వరి, సిబ్బంది యాదగిరి, రజిత, సూర్య, వైష్ణవి, విజయ, లావణ్య పాల్గొన్నారు.



మోటకొండూర్ : చామాపూర్‌లో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థులు



మోత్కూరు : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మోత్కూరు డెవలప్‌మెంట్ ఫోరం సభ్యులు



ఆత్మకూరు(ఎం): సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉపాధ్యాయులను గౌరవించాలి

మోత్కూరు : ఉపాధ్యాయులను గౌరవించాలని మోత్కూరు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు ఎం. బ్రహ్మాచారి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు డెవలప్‌మెంట్ ఫోరం ప్రధాన కార్యదర్శి కలిమెల నర్సయ్య, ప్రతినిధులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, నిలిగొండ మత్స్యగిరి, మర్రి ఆనందం, గాదెనబోయిన నాగరాజు, మహ్మద్ రఫీ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, తొగిటి మనోహరాచారి, సూరోజు భాస్కరాచారి, బద్దం యాదిరెడ్డి, వల్లభాయ్, పసల విజయ, పసల మరియన్న, ఓ.సత్యనాథ్, సోమయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఆలేరు: పట్టణంలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్, వైస్‌ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు సిద్దులు, భీమేష్, రమేష్, జయమ్మ, వాణిశ్రీ, పరమేశ్వరి, అన్నపూర్ణ, ప్రసన్నలక్ష్మి, స్వరూప, పావని, దీపిక, కవిత, శ్వేత, భవాని స్వాతి,మౌనిక, పద్మలత, మమత తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట రూరల్ : భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి తప్పులకు తావులేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని మైలార్‌గూడెంలోని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీవో నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

8న మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

భువనగిరిటౌన్ : ఈద్ మిలాద్ ఉన్ నబీ (మహమ్మద్ ప్రవక్త జయంతి) పురస్కరించుకుని ఈ నెల 8న ర్యాలీ నిర్వహిస్తున్నట్లు భువనగిరి ముస్లిం మైనార్టీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జనం ఉన్న నేపథ్యంలో ఈ నెల 5న జరగాల్సిన ర్యాలీ, బహిరంగ సభను వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ నెల 7 ఆదివారం రాత్రి 8 గంటలకు ఈద్ మిలాద్ ఉన్ నబీ బహిరంగ సభ, 8న సోమవారం ఉదయం 9 గంటలకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీలో భువనగిరి పట్టణ ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాజీ మంత్రిపై ఆరోపణలు చేయడం తగదు

భువనగిరి : మాజీ మంత్రి హరీష్‌రావుపై కల్వకుంట్ల కవిత ఆరోపణలు చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే వారు ఎవరైనా సరే అధిష్టానం చూస్తూ ఊరుకోదన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలి

మోత్కూరు : సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని యూటీఎఫ్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానంపై యువత అవగాహన పెంచుకోవాలన్నారు. శిబిరంలో మొత్తం 33 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వెంకటాచారి, మాజీ జిల్లా అధ్యక్షులు మిర్యాల దామోదర్, దడిపల్లి వెంకన్న, కొణతం శ్రీనివాస్, దర్శనం వెంకన్న, అన్నారం సత్తయ్య, ఆరూర్ ఎల్లయ్య, దొడ్డి రవికుమార్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కె.ప్రభాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మోత్కూరు మండల శాఖ అధ్యక్షులు ఒ.సత్యనాథ్, ఉపాధ్యక్షులు ముప్పా వెంకట్‌రెడ్డి, అనిల్, భాస్కరాచారి, చేతరాశి అంజయ్య పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దాతలు

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గూడురు సర్వోత్తమరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జూలూరు గ్రామంలో గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, జిల్లా కౌన్సిల్‌మెంబర్ పల్లెకాడి బస్వయ్య, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, నాయకులు మేకల చొక్కారెడ్డి, కేసారం కృష్ణారెడ్డి, హరీష్, విజయ్, గోదాసు లింగస్వామి, సాయికిరణ్, భగవాన్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : కేంద్ర పథకాలను వివరిస్తున్న బీజేపీ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఆలేరురూరల్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, శ్రీనివాస్, అంకిరెడ్డి శ్రీనివాస్, అమరేందర్, మహేందర్, సురేందర్, కట్టం అమరేందర్‌రెడ్డి, కిషన్, సాయినాథ్, సారయ్య, శంకర్, కృష్ణమూర్తి, రవి, నాగరాజు, మధు, వెంకటేష్, చంద్రమౌళి, అజయ్, అఖిల్, నవీన్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



గౌడ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్ రూరల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మండలంలోని చిన్నకొండూర్‌లో రూ.10లక్షల నిధులతో నిర్మించనున్న గౌడ సంఘం సంక్షేమ భవనం నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్, జంగయ్య, స్వామి, రాందాస్, అడవయ్య, జంగయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

బొమ్మలరామారం : ప్రజా సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మర్యాల గ్రామంలో గురువారం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న నిర్వహించనున్న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు బొలగాని సత్యనారయణ, చేడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు ఇమ్రాన్, అన్నెమైన వెంకటేష్, మల్లేష్, రాజప్ప, రెడ్యానాయక్, రామకృష్ణ, మాధురి, దివ్య, మౌనిక, గౌతమి, బుజ్జి పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : చేయూత పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 8న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. గురువారం భువనగిరిలో ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పల్లెర్ల సుధాకర్, దుప్పల్లి అనిల్ కుమార్, నల్ల చంద్ర స్వామి,బర్రె శంకర్, వీరన్న మాదిగ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న యానాల దామోదర్ రెడ్డి

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

మోత్కూరు : ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మోత్కూరు పట్టణంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.1.73 లక్షలతో నిర్మించిన క్లస్టర్ భవనాన్ని, అందులో ఏర్పాటు చేసిన మగ్గాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడీఓ సంతోష్, క్లస్టర్ అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, సంఘ నాయకులు పోచం కన్నయ్య, వంగరి రాములు, పసునూరి యాదయ్య, చుంచు లక్ష్మయ్య, సహకార సంఘం మేనేజర్ వేముల లక్ష్మయ్య, కొక్కుల సత్యనారాయణ, వంగరి బాలరాజు, రాజు, రేగోటి శ్రీనివాస్, యాదగిరి, నారాయణ, సురేష్, వాసు, దశరథ, చంద్రమౌళి, ఇన్నయ్య పాల్గొన్నారు.

పోగొట్టుకున్న పర్సు బాధితురాలికి అప్పగింత

భువనగిరిటౌన్ : తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామానికి చెందిన పగిడిపల్లి అనిత బుధవారం భువనగిరికి ఆటోలో వస్తుండగా అందులో తన పర్సు పోగొట్టుకుంది. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి ఆటో డ్రైవర్, ప్రయాణికులను విచారించారు. ఓ వృద్ధురాలి వద్ద పర్సు ఉన్నట్లు విచారణలో తేలడంతో.. ఆమె నుంచి పర్సు స్వాధీనం చేసుకుని గురువారం అనితకు భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎం. రమేష్‌కుమార్, ఎస్ఐ లక్ష్మీనారాయణ అప్పగించారు. పర్సులో 8 తులాల బంగారు ఆభరణాలు, రూ.2వేల నగదు ఉన్నట్లు బాధితురాలు తెలిపింది.

యూరియా కోసం ఆందోళన



పీఏసీఎస్ ఎదుట యూరియా కోసం ఆందోళన చేస్తున్న రైతులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పీఏసీఎస్ వద్ద యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. నాలుగు మూడు రోజుల నుంచి యూరియా రాకపోవడంతో గురువారం యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు ఉదయమే పీఏసీఎస్ వద్దకు చేరుకున్నారు. మధ్యాహ్నం అయినా యూరియా రాకపోవడంతో రైతులు ఆందోళన చేపట్టారు. యూరియా కోసం ఉదయం ఆరు గంటలకు వచ్చి పడిగాపులు పడుతున్నామని వాపోయారు. మధ్యాహ్నం యూరియా లారీ రావడంతో రైతులకు పంపిణీ చేశారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలి

భూదాన్‌పోచంపల్లి : చేనేత రుణాలు మాఫీ చేసి పద్మశాలీలను ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆ సంఘం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు భారత భూషన్, ప్రధానకార్యదర్శి బొమ్మ హరిశంకర్, సహాయకార్యదర్శి బిట్ల గణేశ్, కోశాధికారి రుద్ర సూర్యప్రకాశ్, డైరెక్టర్లు కటకం శ్యామ్, పొట్టబత్తిని వేణు, గుండేటి శివరాజు, కూరపాటి భాస్కర్, గుండు రాజేశ్వరీ, గుర్రం హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ పేలో డబ్బులు వేస్తామని టోకరా

రాజాపేట: ఫోన్ పేలో డబ్బులు వేస్తామని చెప్పి సైబర్ నేరగాళ్లు ఓ వ్యక్తికి టోకరా పెట్టారు. ఈ ఘటన రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో గురువారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. పాముకుంట గ్రామానికి చెందిన మోలుగు సోమలింగం గుప్తాకు గురువారం గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి తన పేరు సుబ్బారావు అని చెప్పాడు. తాను బ్యాంకు నుంచి మాట్లాడుతున్నానని చెప్పి.. మీ ఫోన్ పే నంబర్‌కు నెలకు రూ.350 చొప్పున మూడేళ్ల డబ్బులు రావాల్సి ఉందని చెప్పాడు. ఫోన్ పెట్టేయకుండా మీకు వచ్చే నంబర్లు చెప్పాలనడంతో సోమలింగం గుప్తా సదరు వ్యక్తి నంబర్లు చెప్పాడు. ఈ క్రమంలో సోమలింగం గుప్తా ఫోన్ పే నుంచి మొదటిసారి రూ.18,916, రెండోసారి రూ.16,812 మొత్తం రూ.35,728 నుంచి కట్ అయ్యాయి. మరోసారి నాలుగు నంబర్లు చెప్పమని అడగగా అనుమానంతో ఫోన్ పే బ్యాలెన్స్ చూసుకోగా తన డబ్బులు కట్ అయినట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

శ్రీగాయత్రి కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

భువనగిరి : పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినులు గురువారం స్థానిక వైఎస్సార్ గార్డెన్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సింగనబోయిన మల్లేశం , కళాశాల వైఎస్ ప్రిన్సిపల్ మాటూరి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు వేణురెడ్డి, శ్రీకాంత్, ఉపేందర్‌రెడ్డి, రమేష్, పట్టాబీ, నవీన్, స్టీఫెన్, సత్యనారాయణ, స్వామి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

రాజాపేట : విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను తిలకించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేష్, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఎస్జీఎఫ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో రోజారాణి, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, వ్యాయమ ఉపాధ్యాయులు నర్సింహ పాల్గొన్నారు.

రూ.2,44,444 ధర పలికిన గణపతి లడ్డూ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి శోభాయాత్రను గురువారం నిర్వహించారు.ఇంద్రియాల గ్రామానికి చెందిన ధరావత్ వెంకటేశ్‌నాయక్ రూ.2,44,444 గణపతి లడ్డూను దక్కించుకున్నారు. అదేవిధంగా మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో వినాయకుడి లడ్డూను కాసుల కనకయ్య రూ.1లక్ష 47వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో 101 యూత్ అధ్యక్షుడు చేరాల కిరణ్, ధర్మారెడ్డిపల్లి గణేశ్ ఉత్సవకమిటీ అధ్యక్షుడు సుర్వి కాటంరాజు, గౌరవ అధ్యక్షులు మీసరాజ్, హరిబాబు, ఉపాధ్యక్షుడు కొమిరెవిజయ్, ప్రధానకార్యదర్శి శివ, వంశీ, పరమేశ్, రత్నం రవీందర్, బాలకిషన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పూజలు.. అన్నదానాలు



భువనగిరిటౌన్: స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద పూజలు చేస్తున్న కలెక్టర్ హనుమంతరావు



గుండాల : మాసాన్‌పల్లిలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



రామన్నపేట : శోభనాద్రిపురంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ నాగరాజు



భూదాన్‌పోచంపల్లి : రాంనగర్‌లో నెలకొల్పిన గణపతి వద్ద పూజలు చేస్తున్న మహిళలు



చౌటుప్పల్ : సహస్ర దీపారాధనలో పాల్గొన్న మహిళలు